# మా బావ

రచన :
"శ్రీ రామ్ శ్రీ"

మా బావ గురించి ఎందుకు చెబుతున్నానంటే-ఆయనలో ప్రత్యేకత వుంది. ఆయన అదో తరహా మనిషి. ఏపనిచేస్తాడో ఎవరికీ చెప్పడు - చెప్పింది చేయడు... పైగా నీయిష్టం అనేమనిషి కూడాను!

మా వేలువిడిచిన మేనల్లుకొడుకు. చిన్నప్పట్నుంచి ఒకేచోట పెరిగాం - ఒకేకంచంలో తిన్నాం - ఒకే మంచంలో పడుకున్నాం. ఆ నాటి ఆటలన్నీ నాకిప్పటికీ గుర్తుస్తుంటాయి.

ఒకనాడు మేం నల్గురం ఆడుకుంటున్నాం. ఎందుకో నన్ను బాగా చితకకొట్టాడు. నాకుకోపంవచ్చి, ఏడుస్తూ అమ్మవద్దకి వెళ్ళాను. 'అమ్మా బావ' అంటూ కొట్టాడని చెప్పాను.

'ఎందుకురా దాన్ని కొట్టావు!' అని అమ్మ బావను తిట్టింది. బావకు బాగా కోపంవచ్చి, 'అవును. మీ యింట్లో ఉండబట్టేగదా నన్ను అన్నారు... నే వెడతాను.' అంటూ బయటికి నడిచాడు. అప్పుడు సరిగ్గా మా బావకు పదేళ్ళు నాకు ఎనిమిదేళ్ళూను!

'బావా అమ్మతో ఎప్పుడూ చెప్పనుగా... రాబావా! యింటికి అంటూ చెట్టుక్రింద కూర్చుని ఆకాశంలోకి చూస్తున్నబావను బ్రతిమాలి యింటికి తీసికొచ్చాను! అప్పుడు అమ్మ అంది.

'ఒసేవు మొగుణ్ణి తీసికొచ్చావే. వాడుపోతే నీకు పెళ్ళి కాదనుకున్నావా?' అని అమ్మ నన్ను ఎగతాళిగా నవ్వుతూ మాట్లాడేసరికి సిగ్గేసి యింట్లోకి వెళ్ళిపోయాను.

ఆలా రోజులు గడచాయి. నాకు పదిహేను ఏళ్ళు వచ్చాయి. పెళ్ళి చేయాలనుకుంటున్నారు. ఎవరికిచ్చి? బావకేగా? ఎందుకో బావను చేసికోవాలని నాకు మనస్సులో లేదు. ఆయన్ను చేసికొని నేను సుఖపడతానని నాకేకోశానా లేదు. నా మనస్సులో ఎందుకో అధైర్యం చెబుతోంది.

చిన్నప్పటి బావ కాదు. బాగా మారిపోయాడు. ఇప్పుడు నాతో అసలు మాట్లాడలేదు. అదోలా మాట్లాడాడు.

'బావా' అని ఒకసారి దగ్గరకు వెళ్ళాను. 'ఏం' అన్నాడలాచూస్తూ. ఏం మాట్లాడాలో తోచలేదు. నాకోవిషయం జ్ఞాపకం వచ్చింది. సరిగ్గా [illegible] క్రితం....

'బావా! నన్ను చేసికొంటావా?' అని నవ్వుతూ అడిగాను. అదివరకు అమ్మ అనేది. 'ఒసేవు నీ మొగుణ్ణి పిలువు.' అనేది. బావ అనేవాడు 'ఛీ పాడు నిన్ను చేసికోను. నువ్వు నల్లగా వుంటావు. నాకు నచ్చలేదు' అనేవాడు.

ఆమాటలు యిపుడు జ్ఞాపకం వచ్చాయి. 'ఏంబావా!' అన్నాను మళ్లీ. ఏదో పుస్తకం చదువుతున్నాడు. నాతో సరిగ్గా మాట్లాడకపోయేసరికి నాకూ కోపం వచ్చింది నేను అసలు మాట్లాడను అనే నిర్ణయానికి వచ్చాను.

ఏమిటో! నా పెళ్లి అంటే ఎందుకో భయం వేసింది. అందులో బావ అంటే మరీ భయం. ఏం? అనిపించింది.

'అమ్మాయీ నా మాటవిను. ఆలా కాదనకు. నీవు కాదంటే నేను ఎక్కడికిపోయి సంబంధం వెతుకను. కట్నాలూ - కానుకలు కావల్సిన యీ రోజుల్లో ఏలా కుదురుతాయి. నేనేదో పెద్దవాణ్ణవుతున్నాను. నీయిష్టం. ఆలోచించు. ఎన్నాళ్ళని నిన్ను యింట్లో పెట్టుకోను. అదీగాక అయినసంబంధం. నీకుతెల్సుగా బావవిషయం, చిన్నప్పట్నుంచి...'

'పెరిగాం అందుకనే వద్దంటున్నాను నన్నా. నీకెందుకో బావ అంటె చేసికోవడం యిష్టంలేదు నాన్నా. నీయిష్టం.'

'ఆలా అనకు. యివి చేటులు కావు.' అని ఏవేవో అంటుంటే వినలేకపోయాను. ఎంతకష్టపెట్టున్నాను. వీర్ని కష్టపెట్టి నేను సుఖపడేది ఏముంది. వారిమాట దక్కించనిదాన్ని అని ఎందుకనిపించుకోవాలి? కానీ ఏలా అయితే అదే అవుతుంది.

'నాతల్లి...సుఖీ! .. నామాట దక్కించావు' అంటూ నాన్న ఎంతో ఉప్పొంగి పోయాడు. ఓమూల దుఃఖ

...న్నా, మరోప్రక్క వాండ్లమాటలు దక్కించానని- ఎంతో సంతోషమయింది.

పెండ్లి బ్రహ్మాండంగా కాకపోయినా అదోలా చేశాడు. ఏదో అయిందనిపించారు.

...అక్కయ్యా యిద్దరూ ఒకేచోట పెరిగారు. పెద్దవాళ్ళయ్యారు. ...న చేతుల్లో పెట్టాం. ఏలా చూచుకుంటావో ...న్నప్పట్నుండీ దాని సంగతి నీకు తెల్సుగదా ..అంటే అంటూ నాన్న బావతో చెప్పారు కళ్ళ నీరుతుడుచుకుంటూ...

'అమ్మాయి బావసంగతి నీకు తెల్సు. ఏలా మసలుకొంటావో' అంది అమ్మ నాకువచ్చిన కళ్లనీరు తుడుస్తూ.

ఏలాగో అమ్మ, నాన్ననువదలి వెళ్ళిపోయాను. వెళ్లానేగాని నాకేం తోచేదికాదు. అదోలా నడిచిపోయేది.

చిన్ననాడే తలిదండ్రులుపోతే మానాన్న పెంచాడు బావను, యివాళ... వాళ్ల పెత్తల్లి వారింట్లో కాపురం పెట్టాం. ఆవిడకు ఓ నలభై ఏళ్లుంటాయి. బాగా పని చేయించేది నాచేత. ఏదో చేసేదాన్ని అయినా ఆప్యాయంతో చూచేది.

ఓనాడు ఆయన పగలు భోజనానికి ఆలస్యంగా వచ్చారు. ఎందుకయింది అడిగింది ఆవిడ...' ఏముంది మనకులేదూ ఆ రెండెకరాలు పల్లపుభూమి. అమ్మాను పూరికే ఖర్చు...తుంది. అందుకని రిక్షావ్యాపారం పెట్టామని అదికూడా బేరంచేసే వచ్చాను' అని సమాధానమిచ్చాడు మజ్జిగ అన్నం కల్పుతూ...

'ఎందుకని అలా చేశాడు?...అయోగ్య వ్యాపారం మీద ఏమొస్తుంది?...' నాకేదో విచారంగా వుంది.

'వ్యాపారంమీద ఎక్కువ లాభాలు రావడం మొదలెట్టాయి. ఒకనాడు మా పెద్దత్తగారు చెప్పింది. అబ్బాయీ ఏదో వ్యాపారం చేసికొంటున్నా డబ్బులు మిగుల్తున్నాయి, అమ్మాయికి ఏదోనగ చేయించరా!' అనేది ఆయనకామాటలు రుచించేదికాదు. అదోలా చూచి యిప్పుడెందుకు ఆసొమ్ము. ఉన్నదేదోచాల్లె వాళ్ల నాన్న చేయించిన ఆ ఒంటిపేట గొలుసు చాలదూ!' అని కోపంగా అన్నాడు. ఆ కోపంతోనే కొంచెం రుసరుసలాడాడు.

'పోనీలెండి నాకేం అక్కర్లేదులెండి...' అన్నాను ఆరాత్రి మాటల సందర్భంలో కాని 'నువ్వే చేశావు. పెద్దమ్మతో నువ్వే చెప్పావన్నమాట. జాగ్రత్త, అన్నాడు కోపంగా. ఎంత అవమానం తల కొట్టేసినట్టయింది.

'అదికాదు బావా!' అనబోయాను. కాని చెంప ఛెల్లుమంది. కళ్లనీరు తిరిగాయి. అదే మొదలు ఆయన నామీద చేయిచేసికోవటం,


గమనింపుడు! గమనింపుడు




మీ మేలు కొరకు గమనింపుడు!!!

మీకు ఆకలి లేకున్నను, జీర్ణశక్తి లేకున్నను ఎముకలు మాత్రము తెలియుచుండునట్లు సరీరము కృషించియుండినను కన్నులు గుంటలు పడినను జ్ఞాపకశక్తి కొంచమైనను లేకుండినను మలబద్ధము చేత బాధపడుచుండినను ధైర్యము చురుకుదనము లేకుండి నను శుక్లము బొత్తిగా లేకుండినను మేహరోగముచేత పీడింపబడి యుండినను మా యొక్క "ఆనంద కుసుమాకర లేహ్యము" ను తెప్పించి పుచ్చుకొందురేని 6 వారములులోనా ఎటువంటి మహావ్యాధులనుండి తప్పించుకొని సౌఖ్యము పొందగలరు.

డబ్బి 1-కి రూ. 3-00

మలయాళ మెడికల్ హాల్, (రిజిస్టర్డు) పి. బి. నెం. 27, 189, వక్కీల్ కొత్తవీధి, మధురై

అప్పట్నుంచి ఆయన ... ఆలస్యంగా వచ్చేవారు. ఎక్కడ పోతున్నాడో, ఏం చేస్తున్నాడో తెలియదు. వాళ్ళ పెద్దమ్మకుకూడా చెప్పేవారుకారు... కనిష్టం?

యీ దిగులుతో ఆమెకూడా మరణించింది. దానితో ఆయనకు పట్టపగ్గాలు లేకుండా పోయాయి!...

కొన్ని రాత్రిళ్లు అసలు రాకుండానే వుండేవారు... అడగటానికి నాకు ధైర్యం లేకపోయేది. ఒకనాడు ఆలస్యంగావచ్చి తలుపుతట్టారు. రాత్రి రెండు అయియుంటుంది. అబ్బ! తలుపు తీయగానే 'గుప్' మంది వాసన. తల తిరిగినట్టయింది. ఏంచేయాలి? ఎందుకీ అవమానం. చచ్చిపోదామనిపించింది.

'హుం!...ఫో ఏమిటిలా చూస్తావ్ దయ్యంలాగ పద' అని ముందుకు త్రోశాడునన్ను పడబోయి నాను. కళ్లనీరు తిరిగాయి. ఏం చేయను? ఆరాత్రి ఏలాగో గడిపాను.

యీసంగతి మానాన్నకి తెల్సింది—

'అబ్బాయీ చిన్నప్పట్నుంచి నిన్ను పెంచాను. ఇటువంటివాడివి అవుతాయనిఅనుకోలేదు. ఏదో చేస్తానను కున్నాను. మా అమ్మాయికిన్ని యిబ్బందులు వస్తాయని ఆలోచించలేదు. ఛీ యివాళ మా పూరికి తీసికెల్తున్నాను అన్నాడు కొంచెం కోపంగా.

'నిక్షేపంలా తీసుకెళ్లండి' అన్నాడు ఆయన పైకి చూస్తూ. నాకేడుపువచ్చింది. 'బావా' అనపోయాను. 'రా అమ్మ. ని జీవితాన్ని నాశనం చేశాను. ఆనాడు నీకీ అన్నావుగాని నేనూహించుకోలేక పోయాను. అంటూ ఎంతో విలపించాడు నాన్న.

మాపూరు వెళ్ళిపోయాం. అంతా నాకు అయోమయంగావుంది. అక్కడెలావుందో. అసలు మనిషి లేక పోతే ఏలా? అసలుకే మోసం వస్తుందేమో! వ్యాపారం ఏమైందో? ఏమో? యింకెక్కడి వ్యాపారం. అంతా నాశనమయింది? మనిషీ నాశనమయిపోతూ వుంటే— యింకా ఏం వ్యాపారం?—

'అమ్మాయీ సుశీ! మీ ఆయన యీవూళ్లోనే తిరుగుతున్నాడట. వ్యాపారం మానేశాడట. డబ్బు అంతా ఖర్చు అయిపోయిందట. అన్నారు నాన్న ఏంచెయాలో తోచక శూన్యంలోకి మాస్తూ నిల్చుండి పోయాను.

ఆలా ఆ రెండునెలలు గడచాయి. హఠాత్తుగా మా ఆయనవచ్చి 'ఏమండీ! మీ అమ్మాయిని పంపండి. తీసికెళ్ళాలి!...' అని గట్టిగా తొందరచేయసాగారు. ఆశ్చర్యం. యిదివరకలాలేదు ఏదో క్రొత్తగా వున్నాడు. ఏం చేస్తున్నారు. నన్ను పంపటానికి నాన్నకు మనస్కరించ లేదు. అమ్మపట్టుదలతో బయలుదేరాను.

'మనవూరేనా బావా!' అన్నాను ...తో అప్యాయితతో! 'ఊ' అంటూ తీసికెళుతున్నాడు. యిద్దరం రిక్షాలో ఎక్కాం. గవర్నరుపేటలో ఓ పెద్ద మేడముందు దిగాం నాకే ఆశ్చర్యమేసింది. దిగు ... అన్నాడాయన. అనుమానంగా దిగాను.

లోపల ఎంతో అదంగా తయారయింది. ఎన్నో సోఫాలు. ఎన్నో లైట్లు కళ్ళుమిరుమిట్లు గొల్పుతున్నాయి స్వర్గంలావుంది 'ఎవరిల్లు' అన్నట్టు చూచాను ఆయన ముఖంలోకి!...

'రా...' అంటూ ఓ ఆడగొంతువిన్పించి ఆశ్చర్యంతో వెనుతిరిగాను... చూడలేక పోయాను. ఎవరీవిడ? ఎంత బాగా తయారయింది. సన్నటివాయిలు కట్టింది. ముఖాన్ని పౌడరుతో అద్దింది. మారానికి స్నోవాచ్నోస్తుంది. నాజూకుగా అంది. పరాయి ఇల్లుకాదు. ఇది మీవారిల్లే' అంది. ఆమాటల్లో అర్థం అయింది.

'ఛీ యిదేంపని!' అన్నాను కొంచెం రౌద్రంగా 'మాటలు తగ్గించు సుశీ! రా. నామాటవిను! రా యిలా రా. యిక్కడ కూర్చో' అన్నారాయన.

కూర్చోవటానికి మనస్కరించలేదు. 'నీ యిష్టం లల్లీ' అన్నారాయన ఆమె ముఖంలోకి చూచి చిరునవ్వు నవ్వుతూ. నాకు భయంవేసింది. నన్ను పట్టుకోబోయిందావిడ. తప్పించుకో పోయాను. ఆయనలేచారు. లాభం కాదని వీధిలోకి పరుగెత్తాను. ఎంత అవమానం. ఎన్ని పనులు చేస్తున్నారు? నన్నోదని యిలా తిర్గుతున్నారా? ఎంత అవమానం.

'నాన్నా! జరిగిందిది' అన్నాను నాన్నతో ఏడుస్తూ. 'ఏంచేస్తాం? రోజులు పాడువి' అని ఆయన అదోలా అన్నాడు. సరిగ్గా రాత్రి 1 గంట అయింది.

ఆరాత్రి సరిగా నిద్రపట్టలేదు నాకు! దాని ఇంట్లో ఎంత అవమానం?

తెల్లారింది 'ఏమండీ! సుందరామయ్యగారిల్లు యిదేనా?-మీ అల్లుడు రాత్రి గవర్నరుపేటలో రక్తం కక్కి చనిపోయారు. ఆయనకు క్షయం పాపం, రాత్రి దగ్గువచ్చి చనిపోయారు రండి' అన్న మాటలు నాకు వినబడ్డాయి. ఏం చేయాలి? ఏం అనుకోవాలి? నాబ్రతుకు చుక్కానిలేని నావఅయింది. జీవితం అంధకార బంధురమయింది. మాబావ పోయారు నన్నోదలి. ఎంతపని చేశావు బావా' అంటూ ఏడ్చాను.